

దండేపల్లి : లింగాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు




జైపూర్ : ఇందారం ఓపెన్‌కాస్టు గనిపై మాట్లాడుతున్న చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్



కాగజ్‌నగర్‌లో బ్యాలెట్ పేపర్‌ను చూపిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి

# అలుపెరగని గులాబీ సేన

**ఊరూరా ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం ● సభలు, సమావేశాలు, రోడ్‌షోల్లో అభ్యర్థులు**

**కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి ● ఆయా పార్టీల నుంచి భారీగా చేరికలు**

**ఆసిఫాబాద్**, మంచిర్యాల జిల్లాల్లో బీఆర్ఎస్ ప్రచారం అలుపెరగకుండా సాగుతున్నది. అభ్యర్థులు కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప, నడిపెల్లి దివాకర్‌రావు, బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యతో పాటు శ్రేణులు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఊరూరా సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహిస్తుండగా, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధితో పాటు మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తుండగా, అనూహ్య స్పందన వస్తున్నది. పదేళ్లలో సాధించిన ప్రగతిని చూసి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలతో ఒరిగేదేముండదని, ఆ పార్టీలను నమ్మితే మోసపోవడం ఖాయమని హెచ్చరిస్తున్నారు. ఇక ఆయా పార్టీల నుంచి వలసలు కొనసాగుతుండగా, రోజు రోజుకూ కారుకు మద్దతు పెరుగుతున్నది.



నెన్నెల : చిన్న వెంకటాపూర్‌లో ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



మంచిర్యాల టౌన్ : విజిత్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న రాజీవ్‌నగర్ వాసులు



రెబ్బెన : గోలేటిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ పాటు సుమలత



భీమారం : బూర్గుపల్లి గ్రామంలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిర్పూర్(టీ)లో అభివాదం చేస్తున్న సిర్పూర్ అభ్యర్థి తనయుడు వంశీ



సిర్పూర్(టీ) రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప



మంచిర్యాల టౌన్ : గౌతమీనగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి రాజకుమారి, కోడలు ఉదయశ్రీ, కౌన్సిలర్ సిరికొండ పద్మ